క్లుప్తంగా

ఇంటి వద్దకే పింఛన్ పంపిణీ

వేంపల్లె : వృద్ధులు, వికలాంగులకు సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ పంపిణీ చేశారు. గురువారం స్థానిక 6వ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ గౌతమ్‌రెడ్డి సచివాలయాలకు రాలేని వికలాంగులు, వృద్ధులకు ఇంటి వద్దకే వెళ్లి పింఛన్‌ను అందజేశారు. మూడు రోజుల్లో మిగిలిన లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

బాబుకు ఇవే చివరి ఎన్నికలు


నారాయణమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న గండ్లూరు వీరశివారెడ్డి

సింహాద్రిపురం : చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి బావమరిది, ఎన్నికల పరిశీలకులు గండ్లూరి వీరశివారెడ్డి తెలిపారు. మండలంలోని లోమడ గ్రామానికి చెందిన అనిమల నారాయణమ్మ చంద్రబాబు నిర్వాకంతో బుధవారం సచివాలయం వద్దకు పింఛన్ తీసుకోవడానికి వెళ్తూ వడదెబ్బ తగిలి ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ఆయన లోమడ గ్రామానికి చేరుకుని ఆమె మృతదేహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్ పవన్ చంద్రారెడ్డి, ఎంపీటీసీ రాజబాబు, నాయకులు రిషికేశవ రెడ్డి పాల్గొన్నారు.

డిజిటల్ బంకు ప్రారంభం


డిజిటల్ బంకును ప్రారంభిస్తున్న వైఎస్ మధురెడ్డి, వైఎస్ మనోహర్‌రెడ్డిలు

తొండూరు : మండలంలోని తేళ్లూరు గ్రామ సమీపంలో బీవీఎస్ఆర్ ట్రాన్స్‌పోర్ట్ లారీల గ్యారేజీలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ బంకును మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి, మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డిలు ప్రారంభించారు. ముందుగా బీవీఎస్ఆర్ ట్రాన్స్‌పోర్ట్ యజమాని సుబ్బారెడ్డి వైఎస్ మనోహర్‌రెడ్డిని, వైఎస్ మధురెడ్డిలను సత్కరించారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ రవీంద్రారెడ్డి, జడ్పీటీసీ రామమునిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రఓబులరెడ్డి, లక్ష్మిరెడ్డి, సర్పంచ్ సుబ్బారెడ్డి, పద్మనాభరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఇంద్రకిరణ్‌రెడ్డి, చలమారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

నేడు గుణకనపల్లెలో ప్రచారం

లింగాల : మండలంలోని గుణకనపల్లె గ్రామంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తారని మండల కన్వీనర్ పి.వి.సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బాబురెడ్డి, మల్లికార్జునరెడ్డిలు తెలిపారు.

నేడు మదూరులో..

తొండూరు : మండలంలోని మదూరు గ్రామంలో శుక్రవారం సాయంత్రం 3 గంటలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ తొండూరు మండల ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి తెలిపారు. పులివెందులలో వైఎస్ మధురెడ్డి స్వగృహం నుంచి ర్యాలీగా మదూరు గ్రామానికి చేరుకుని ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు. కార్పొరేషన్ డైరెక్టర్లు, ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పెన్షన్‌దారుల కష్టాలు


బిడ్డను ఎత్తుకుని మరోకరి సాయంతో సచివాలయానికి వచ్చిన అందురాలు ఆదాంబీ

జమ్మలమడుగు : ఈ మహిళ పేరు ఆదాంబీ. పుట్టుకతోనే గుడ్డి. బయటికి రావాలన్న ఎవరో ఒకరి సాయం తీసుకోవాలి. ఈమెకు ఒక అమ్మాయి కూడ ఉంది. పెన్షన్ కోసం ఆమె కూమార్తెను ఎత్తుకుని మరోమహిళ సాయం తీసుకుని ముద్దనూరు రోడ్డులో ఉన్న సచివాలయానికి వచ్చింది. గతంలో తన ఇంటి వద్దనే పెన్షన్ ఇచ్చేవారు. ఇప్పుడు ఇంత దూరం రావాల్సివస్తోందన్నారు.

ముందస్తు ఉగాది సంబరాలు

సింహాద్రిపురం : మండలంలోని కోవరంగుట్టపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయులు అంగడి నాగేంద్ర సౌజన్యంతో నూతన తెలుగు సంవత్సరమైన క్రోధి నామ సంవత్సరం ఉగాది సంబరాలను, పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ గంగామహేశ్, సీఆర్పీ సురేంద్రనాథ్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

మంచి మనసున్న జగనన్నను మళ్లీ ఆశీర్వదించండి


గోటూరులో ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్‌టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి


కొండాపురం : ప్రచారంలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి


పులివెందులలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు

వల్లూరు : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు, పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూ సుపరిపాలనతో మంచి మనసున్న మారాజుగా అందరి మనసుల్లో నిలిచిన జగనన్నను మళ్లీ ఆశీర్వదించాలని కమలాపురం ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్‌టీసీ రాష్ట్ర చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని గోటూరు గ్రామ పంచాయతీలోని గోటూరు, ఎస్సీ కాలనీ, వెంకటేశాపురం గ్రామాలలో గురువారం జరిగిన ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొని ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వైఎస్ఆర్‌సీపీ కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, కమలాపురం అసెంబ్లీ అభ్యర్థి పీ రవీంద్రనాథరెడ్డిలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. జగన్ మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు ఇంటి వద్దే అందుతాయన్నారు. అవ్వా తాతలకు ఇస్తున్న పెన్షన్లను అడ్డుకున్న టీడీపీ అధికారంలోకి వస్తే గతంలో మాదిరిగా జన్మభూమి కమిటీలు పెత్తనం చెలాయిస్తాయన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి, స్థానిక నేతలు శివకుమార్‌రెడ్డి, నాగసుబ్బారెడ్డి, రామాంజనేయరెడ్డి, నిత్యానందరెడ్డి, ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి, పుత్తా యల్లారెడ్డి, గోసుల శివారెడ్డి, నూతేటి రవి, కృష్ణమూర్తి, జంగిడి సుబ్బరాయుడు, పుటిక శంకర్, నరసింహులు, రాజా, సుబ్బయ్య, శేషగిరి, పొట్టిపాటి ఈశ్వర్‌రెడ్డి, శివయ్య, నాగ సుబ్బయ్య, నారాయణ వెంకట శివ, సుబ్బయ్య, శివాల్‌పల్లె శివయ్య తదితరులు పాల్గొన్నారు.

మంచి చేసిన ప్రభుత్వానికి మద్దతు ఇవ్వండి

కొండాపురం : అర్హతే ప్రామాణికంగా సంక్షేమాన్ని ప్రజలకు చేరువ చేసిన ప్రభుత్వానికి ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి ప్రజలను కోరారు. గురువారం ఆయన మండలంలోని కోనవారిపల్లె, బురుజుపల్లె, బ్రాహ్మణపల్లె, రేగడిపల్లె, వెంకటాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల్లో టీడీపీ, జనసేనా, బీజేపీలు జతకట్టి ఓటు అడగాడానికి వస్తున్నారన్నారు. పింఛన్ల పంపిణీని అడ్డుకున్న వాళ్లకు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. ఐదేళ్లల్లో పార్టీలు చూడకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమం అందించిన మీ బిడ్డను మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలంటే ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మోజారిటీతో గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు. గత టీడీపీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మోసపూరిత హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన అనంతరం వాటిని విస్మరించిందన్నారు. మరోసారి మోస పూరిత మాటలతో ప్రలోభాలకు గురి చేయడానికి టీడీపీ నాయకులు వస్తున్నారని వారి అబద్దపు మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత వైఎస్ జగనన్నకే దక్కుతుందన్నారు. ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని, నన్ను గెలిపించాలని ప్రజలను ఆయన అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల నాయకుడు చింతారాజారెడ్డి, రాష్ట్ర కనీస వేతనాల సలహా కమిటీ చైర్మన్ ఓంటెద్దు రఘునాథరెడ్డి, మండల కన్వీనర్ జగదీశ్వర్‌రెడ్డి, ఉప మండలాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, విష్ణు వర్ధన్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి నాగేశ్వర్‌రెడ్డి, మధుసుదన్‌రెడ్డి, నిర్మలనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి కోసం జగన్‌ను మళ్లీ సీఎం చేయాలి

పులివెందుల రూరల్ : రాష్ట్రాభివృద్ధి కోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాలని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ వరప్రసాద్‌లు అన్నారు. గురువారం పట్టణంలోని క్రిస్టియన్ లైన్‌లో నిర్వహించిన ప్రచారంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, వైఎస్ అవినాష్‌రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఆయన ప్రజలను కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలే ఆయనను ముఖ్యమంత్రిని చేస్తాయన్నారు. ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేసి ప్రతి పక్షనాయకుడు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా వాటిని తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మే నెలలో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి డిపాజిట్ కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను వింటూ పరిష్కరించేవిధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ చిన్నప్ప, సివిల్‌సప్లై డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, క్రిస్టియన్‌లైన్ వార్డు కౌన్సిలర్ సుజాత, డేనియల్, జేసీఎస్ కన్వీనర్ చంద్రమౌళి, నూరుబాషా కార్పొరేషన్ చైర్మన్ రసూల్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలు సంతోషంగా ఉండటం టీడీపీకి ఇష్టం లేదు

చింతకొమ్మదిన్నె : రాష్ట్రంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండటం చంద్రబాబునాయుడుకు, కూటమి పార్టీలకు ఇష్టంలేదని సీకేదిన్నె జడ్పీటీసీ సభ్యుడు పి.నరేన్ రామాంజులురెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బుగ్గలపల్లి, బుగ్గలపల్లి దళితవాడ, గూడవాండ్లపల్లి, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారంలో ప్రతి ఇంటికి వెళ్లి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి, వేయించి వైయస్సార్‌సీపీ అభ్యర్థులు ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యే పి.రవీంద్రనాథరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో ఇంటికి వెళ్లి పింఛన్లను, ప్రభుత్వ పథకాలను అందిస్తున్న వలంటీర్ల వ్యవస్థను రద్దు చేసేందుకు చంద్రబాబునాయుడు చేసిన కుట్రలు అన్నీ ఇన్నీ కాదన్నారు. వేసవిలో పండుటాకులు అయిన వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు పింఛన్ కోసం కిలోమీటర్ల దూరం వెళ్లి పడిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. తిరిగి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో ప్రజలకు ఏ ఒక్క సంక్షేమ పథకం ఇంటి వద్దకు చేరదన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా ప్రభాకర్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కో కన్వీనర్ కళా యాదవ్, మండల ఉపాధ్యక్షుడు గజ్జల సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు ఉప సర్పంచ్‌లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాతను మరో సారి సీఎం చేద్దాం

కమలాపురం : వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలో సంక్షేమ పథకాలు అందించి సంక్షేమ ప్రదాతగా నిలిచిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరో సారి సీఎం చేద్దామని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తె డాక్టర్ రమ్యతారెడ్డి ప్రజలను కోరారు. గురువారం మండలంలోని చదిపిరాళ్లలో ఎంపీపీ గండి భారతి, సర్పంచ్ నాగరత్నమ్మ, ఎంపీటీసీ ప్రభావతమ్మలతో కలసి ఆమె ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. మీ కుటుంబానికి వైఎస్సార్ సీపీ పాలనలో మేలు జరిగితేనే జగనన్నకు ఓటు వేయాలని కోరారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన సీఎం జగనన్న సంక్షేమ ప్రదాతగా నిలిచారన్నారు. ఈ సంక్షేమ ప్రదాతకు మరో సారి సీఎం చేసుకుందామని ఆమె పిలుపునిచ్చారు. చంద్రబాబు వస్తే ఇబ్బందులు తప్పవన్నారు. ఆయన చేసిన పనికి ప్రస్తుతం పింఛన్ల కోసం పండుటాకులు పడరాని పాట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు వస్తే సంక్షేమ పథకాల కోసం ఇలాంటి ఇబ్బందులే పడాల్సి వస్తుందన్నారు. అదే జగనన్న సీఎం అయితే అర్హత ఉంటే చాలనీ, సంక్షేమ పథకాలన్నీ ఇంటికే వస్తాయన్నారు. త్వరలో జరిగే సాధారణ ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో వారిని గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, పీపీ కృష్ణారెడ్డి, మునీంద్రారెడ్డి, జయసుబ్బారెడ్డి, బాబు, పుత్తా మధు, ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌సీ పుల్లారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, నిఖిల్ రెడ్డి, ఇర్ఫాన్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓట్లేస్తేనే ఉజ్వల భవిష్యత్తు

చక్రాయపేట : ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి ముఖ్యమంత్రిగా జగనన్నను, ఎంపీగా అవినాష్‌రెడ్డిని గెలిపించు కుంటేనే మనకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి తెలిపారు. గురువారం ఆయన మండల కన్వీనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ శివప్రసాదరెడ్డి, ఎంపీపీ మాధవీ బాలకృష్ణలతో కలసి మండలంలోని కె.ఎర్రగుడి, దళితవాడ, బీసీ కాలనీ, పెదమలవాండ్లపల్లె, ముద్దప్పగారిపల్లెలలో ఇంటింటా తిరిగి జగనన్న ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించి మాట్లాడారు. గతంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ హరిశేఖర్‌నాయుడు, మండల ఉపాధ్యక్షుడు అబ్దుల్ గఫూర్, ఉపసర్పంచ్ రామాంజులరెడ్డి, మాజీ సర్పంచ్ రఘురామిరెడ్డి, మధుసూదనరెడ్డి, జగదీశ్వరరెడ్డి, ప్రభాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : మండలంలోని రామట్లపల్లె గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మండల ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి ఇంటింటా తిరుగుతూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, కడప ఎంపీ అభ్యర్థిగా వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఐదేళ్లలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పి.వి.సుబ్బారెడ్డి, మండల యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బాబురెడ్డి, మల్లికార్జునరెడ్డి, కడప పార్లమెంటరీ కన్వీనర్లు సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, గ్రామ నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, రవిశంకర్‌రెడ్డి, సాంబశివారెడ్డి, గంగిరెడ్డి, మునిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, పెద్ద ఈశ్వర్‌రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ నాగేంద్రనాథరెడ్డి, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : ప్రజల సంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని సంక్షేమ పథకాలు తిరిగి పొందాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, వైఎస్ అవినాష్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి బావమరిది, ఎన్నికల పరిశీలకులు గండ్లూరి వీరశివారెడ్డి తెలిపారు. గురువారం మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి ఆయన చవ్వారుపల్లె గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి మాట్లాడారు.

ఐదు సంవత్సరాలు సీఎం ఇచ్చిన సంక్షేమ పథకాలను, గ్రామ అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రామ్మోహన్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, బ్రహ్మనందరెడ్డి, హరినాథరెడ్డి, ద్వారకనాథరెడ్డి, హరికిషోర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సూర్యశేఖర్‌రెడ్డి, శ్రీధర్నాథరెడ్డి, వెంకట్‌రెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డి, మహిధర్‌రెడ్డి, మహేంద్రనాథరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


సీకేదిన్నె : ఎన్నికల ప్రచారంలో జెడ్పీటీసీ పి.నరేన్ రామాంజులు రెడ్డి


చదిపిరాళ్లలో ప్రచారం చేస్తున్న డాక్టర్ రమ్యతారెడ్డి


చక్రాయపేట : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరుతున్న వైఎస్ కొండారెడ్డి


లింగాల : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న వైఎస్ అభిషేక్‌రెడ్డి


సింహాద్రిపురం : వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న గండ్లూరి వీరశివారెడ్డి

వలంటీర్ల రాజీనామా


పెద్దముడియంలో రాజీనామా పత్రాలను చూపిస్తున్న వలంటీర్లు


జమ్మలమడుగు : రాజీనామా సమర్పించిన ఉప్పలపాడు గ్రామ వలంటీర్లు

పెద్దముడియం : మండలంలోని పెద్దపసుపుల గ్రామానికి చెందిన 11 మంది గ్రామ వలంటీర్లు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను గ్రామ కార్యదర్శికి అందజేశారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఎన్నికలకు వలంటీర్లు దూరంగా ఉండాలనే ఆదేశాలను పాటిస్తూ రాజీనామా సమర్పించామన్నారు. వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవడమే తమ లక్ష్యమన్నారు.

జమ్మలమడుగులో 12 మంది..

జమ్మలమడుగు : మండలంలోని ఎస్.ఉప్పలపాడు గ్రామానికి చెందిన 12 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. గురువారం ఉదయం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులకు తమ రాజీనామా పత్రాన్ని అందించారు.

ముద్దనూరులో 60 మంది..

ముద్దనూరు : మండలంలోని గ్రామ సచివాలయ వలంటీర్లు రాజీనామా చేశారు. గత రెండు రోజులుగా 60 మంది వలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపీడీవో చంద్రమౌళి తెలిపారు. మండలంలో సుమారు 180 మంది గ్రామ సచివాలయ వలంటీర్లు వున్నారు.

చంద్రబాబును ప్రజలే సస్పెండ్ చేయాలి

ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

వీరపునాయునిపల్లి : వలంటీర్ల సేవలను ఆపించిన చంద్రబాబును ప్రజలే సస్పెండ్ చేయాలని ఆయన ప్రజలను కోరారు. గురువారం మండలంలోని మొయిళ్లచెరువు గ్రామంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డితో కలసి పాల్గొని మాట్లాడారు. వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఇంటివద్దకే వెళ్లి పింఛన్లు ఇస్తున్న వలంటీర్ల సేవలను ఆపించిన చంద్రబాబును ఈ ఎన్నికల్లో ప్రజలే బుద్ధిచెప్పి సస్పెండ్ చేయాలని ప్రజలను ఆయన అభ్యర్థించారు. వచ్చే ఎన్నికల్లో కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్న తెలుగుదేశం, జనసేన, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు వీడ్కోలు పలికేందుకు సిద్ధమవ్వాలన్నారు. ఎన్నికల సమరంలో ఒంటరిగా పోటీ చేసేందుకు దమ్ము, ధైర్యం లేక చంద్రబాబునాయుడు అన్ని రాజకీయ పార్టీలతో పొత్తు పెట్టుకున్నాడన్నారు. మండలంలోని మొయిళ్లచెరువు, ఎన్.పాలగిరి, బుసిరెడ్డిపల్లి, పోచంరెడ్డిపల్లె గ్రామాల్లో పంట పొలాలకు నీరు అందించేందుకు సర్వరాయ సాగర్ నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా నీరు అందించడంతో పాటు అన్ని చెరువులను నీటితో నింపడం జరుతోందన్నారు. అనంతరం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకునేందుకు కృషి చేయాలన్నారు. కడప ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డిని, నన్ను మంచి మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి కమలాపురం చరిత్రను తిరగ రాద్దామని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా నాయకుడు సాయినాథశర్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నిత్యం రాష్ట్ర ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అటువంటి నాయకున్ని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హత్యారాజకీయాల గురించి బీటెక్ రవి మాట్లాడటం హాస్యాస్పదం


పులివెందుల : మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


సింహాద్రిపురం : మీడియాతో మాట్లాడుతున్న లింగాల వైఎస్సార్‌సీపీ నాయకులు


మాట్లాడుతున్న చైర్మన్ వరప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు

పులివెందుల : హత్యారాజకీయాల గురించి బీటెక్ రవి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని సింహాద్రిపురం మండల ఎన్నికల పరిశీలకులు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి బావమరిది గండ్లూరి వీరశివారెడ్డి, మండల వైస్ ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డిలు తెలిపారు. గురువారం భాకరాపురంలోని వైఎస్ జగన్ క్యాంపు కార్యాలయంలో వారు మాట్లాడుతూ హత్యారాజకీయాలు ఎవరితో మొదలయ్యాయో, ఎవరి రాజకీయ జీవితంతో ప్రారంభమయ్యాయో పులివెందుల ప్రజలకు బాగా తెలుసులే బీటెక రవి అన్నారు. అసలు బీటెక రవి అనైతిక పొత్తులతో ముందుకు వస్తున్నారన్నారు. బీటెక్ రవి బీజేపీ, జనసేన, కాంగ్రెస్‌లలో ఎవరితో పొత్తు పెట్టుకున్నారో ముందు ప్రజలకు చెప్పాలన్నారు. ఒక్క జగన్‌మోహన్‌రెడ్డిని ఎదుర్కోవడానికి ఇంత మంది, ఇన్ని పార్టీలు ఏకమై ముందుకు రావడం హేయమైన చర్యగా అభివర్ణించారు. వలంటీర్లు ప్రజలకు, వృద్ధులకు చేసే సేవలను ఓర్వలేక ఎన్నికల కమిషన్ ద్వారా వారిని అడ్డుకోవడం జరిగిందన్నారు. పింఛన్ కోసం వెళ్లి లోమడ గ్రామానికి చెందిన నారాయణమ్మ వడదెబ్బతో మృతి చెందిందన్నారు. వృద్ధుల గోడు చంద్రబాబుకు తప్పక తగులుతుందన్నారు. షర్మిల తెలంగాణలో పార్టీపెట్టి అక్కడ అందర్ని ముంచి ఇప్పుడు ఏపీకి వచ్చిందన్నారు. ఏపీలో షర్మిల ఎవరిని ముంచుతుందో ప్రజలే తెలియజేస్తారన్నారు. ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డి పేరును ప్రకటించడాన్ని తప్పుపట్టిన షర్మిల... అసలు రాజకీయంగా ప్రజలకు సేవచేసే మంచి వ్యక్తి అవినాష్‌రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించడంలో ఆశ్చర్యం ఏముందని ప్రశ్నించారు. బిదినంచెర్ల బ్రహ్మంరెడ్డి, భాస్కర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, ద్వారకనాథరెడ్డి, మహేశ్వరరెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, అమర్నాథరెడ్డి, కాంబల్లి జగదీశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీటెక్ రవి అసత్య ఆరోపణలు మానుకో..

బీటెక్ రవి అసత్య ఆరోపణలు మానుకోవాలని లింగాల మండల వైఎస్సార్‌సీపీ నాయకులు పీవీ సుబ్బారెడ్డి, మల్లికార్జునరెడ్డి, అంబకపల్లె బాబు, లింగాల శేఖర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, నాగేంద్రనాథరెడ్డి, భాస్కర్‌రెడ్డిలు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో వారు మీడియాతో మాట్లాడుతూ బీటెక్ రవి నిత్యం మీడియా ముందుకు వచ్చి ఎలాంటి ఆధారాలు లేని అసత్య ఆరోపణలతో వైఎస్ కుటుంబ సభ్యులపై బురదచల్లే ప్రయత్నం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రస్తుతం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలు కడప జిల్లాను, పులివెందుల నియోజకవర్గంను ఎంత అభివృద్ధి చేశారో ముందు తెలుసుకోవాలన్నారు. బీటెక్ రవి ఆరు సంవత్సరాలు ఎమ్మెల్సీగా ఉన్న కాలంలో ఏనాడైనా పులివెందుల నియోజకవర్గానికి కానీ, తన సొంత గ్రామమైన కసనూరు గ్రామాన్ని కానీ ఒక్క రూపాయి వెచ్చించి అభివృద్ధి చేశాడా? అని ప్రశ్నించారు. బీటెక్ రవి నాయకుడైన చంద్రబాబు 14 ఏళ్లు సీఎంగా ఉన్న కాలంలో ఒక్క రూపాయి నిధులైన పులివెందులకు కేటాయించడం చూశావా? అని దుయ్యబట్టారు. వైఎస్ షర్మిల గురించి మాట్లాడుతున్న బీటెక్ రవి ఆమె ఎవరికి మేలు చేయడానికి రాష్ట్రంలో అడుగుపెట్టారో, నిత్యం షర్మిలకు కానీ, సునీతకు కానీ సపోర్ట్ చేస్తున్న చంద్రబాబు నాయుడు అన్న విషయం జగమెరిగిన సత్యమన్నారు. పులివెందుల అభివృద్ధిని చూసి మాజీ శాసనమండలి సభ్యులు ఎస్‌వి సతీష్‌కుమార్‌రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం చూసైనా బీటెక్ రవి సిగ్గుతెచ్చుకోవాలన్నారు.

ఆదరణను చూసి ఓర్వలేకనే ఆరోపణలు

పులివెందుల రూరల్ : కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే బీటెక్ రవి పిచ్చి ఆరోపణలు చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీటెక్ రవికి అవినాష్‌రెడ్డి నాయకత్వాన్ని చూసి భయం పట్టుకుందన్నారు. వైఎస్ అవినాష్‌రెడ్డి ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. వైఎస్ వివేకాను అతికిరాతకంగా చంపిన దస్తగిరికి బీటెక్ రవికి ఉన్న సంబంధాల గురించి పులివెందుల ప్రజలకు చెబితే బాగుంటుందన్నారు. సునీత, షర్మిలతో రహస్య ఒప్పందం చేసుకుని బీటెక్ రవి, చంద్రబాబులు నాటకాలు ఆడిస్తున్నారన్నారు. బీటెక్ రవికి పార్టీ కేడర్ కూడా మద్దతు పలికే పరిస్థితి లేదన్నారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : తెదేపా అభ్యర్థి బీటెక్ రవి దిక్కుతోచక వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డిలపై నోరు పారేసుకుంటున్నాడని చక్రాయపేట మండల వైఎస్ఆర్‌సీపీ నేతలు మండిపడ్డారు. గురువారం చక్రాయపేట జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి, మండల కన్వీనర్ బెల్లం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ మాధవీబాలకృష్ణ, పులివెందుల నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డిలు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వృద్ధులకు ఇచ్చే పింఛన్ల విషయంలోనూ రాజకీయం చేసిన మీపార్టీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, అవినాష్‌రెడ్డిని విమర్శించడం సిగ్గు చేటని మండిపడ్డారు. సింగిల్ విండో అధ్యక్షుడు శేషారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వేదమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మానవ ఐక్యతకు ప్రతీక ఇఫ్తార్ విందు

వేంపల్లె : సమాజంలో మానవ ఐక్యతకు ఇఫ్తార్ విందు ఒక ప్రతీకని గండి వీరాంజనేయస్వామి దేవస్థానం చైర్మన్ కావలి కృష్ణతేజ తెలిపారు. గురువారం మండలంలోని వీరన్నగట్టుపల్లిలో ఉన్న జామియా మసీదులో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో అజీమ్, పీరా, యువకులు, మసీదు పెద్దలు పాల్గొన్నారు.

టీటీడీ ఆధ్వర్యంలో పంచాంగ పఠనం

కడప కల్చరల్ : తిరుమల-తిరుపతి దేవస్థానాల హిందూ ధర్మ ప్రచార పరిషత్ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకను ఈ నెల 9న ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు విజయ్‌భట్టర్ తెలిపారు. కడప నగరం గడ్డిబజారులోని లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో ఉదయం ఆరు గంటలకు నవకలశ స్థాపన, తిరుమంజనం, విశేషాలంకారం, అర్చన, నివేదన, తీర్థ ప్రసాద వినియోగం ఉంటాయన్నారు. సాయంత్రం 5 గంటలకు టీటీడీ వేదిక్ యూనివర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్, ఆగమ సలహాదారులు డాక్టర్ కేహెచ్. వరదరాజన్ (రాజేష్ స్వామి) పంచాంగ పఠనం చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు తమ రాశి ఫలాలను తెలుసుకోవచ్చని ఆయన వివరించారు.